ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.
ఉదయం
సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 68 | పేజీలు: 6 | వెల: రూ.3/- | శుక్రవారం 20 జూన్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి



బేసిన్ల మీద అవగాహన లేని
## సీఎం రేవంత్

దేవాదుల ఏ బేసిన్ కింద ఉందో కూడా తెలీదా
బనకచర్లపై పక్కదోవ పట్టించేలా మాట్లాడుతారా
సిఎం తీరుపై మండిపడ్డ హరీష్ రావు

హైదరాబాద్, జూన్ 19 (ప్రభాత ఉదయం)

ఆంధ్రా జల దోపిడీని అడ్డుకుని.. తెలంగాణ పొలాలకు నీళ్లు పారియ్యమని, అక్రమ ప్రాజెక్టును ఆపమని అడిగితే.. అది చేతగాక అడ్డుఅదుపు లేకుండా అబద్దాల ప్రవాహాన్ని నిన్న సీఎం పారించే ప్రయత్నం చేశారని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. అసలు విషయం మాట్లాడకుండా.. విషయాన్ని పక్కదోవ పట్టించారు. మా ఎంపీ రవిచంద్ర బాగా ఆర్గ్యూ చేశారు. బనచకర్ల ప్రాజెక్టును ఆపేందుకు ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా సహకరిస్తుంది. దీన్ని గాంధీ భవన్‌గా, రాజకీయ వేదికగా మార్చకు. అసెంబ్లీ ఏర్పాటు చేసి ఏకగ్రీవ తీర్మానం చేయ్. అఖిలపక్షాన్ని ఢిల్లీకి ..మిగతా 2లో

# బనకచర్ల ప్రాజెక్టు అంశంలో
# అభ్యంతరాలు



పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుకు
అనుమతులు ఇవ్వొద్దు
కేంద్రమంత్రి పాటిల్‌ను కలిసిన
సిఎం రేవంత్, ఉత్తమ్

హైదరాబాద్, జూన్ 19 (ప్రభాత ఉదయం)

బనకచర్ల ప్రాజెక్టు అంశంలో తమకు ఉన్న అభ్యంతరాలను కేంద్రమంత్రికి వివరించామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బనకచర్ల ప్రాజెక్టు పట్ల తెలంగాణ ప్రజల్లో తెలంగాణ రైతుల పట్ల ఆందోళన ఉందని, గోదావరి కృష్ణ నుంచి 1500 టీఎంసీల వాటర్ తెలంగాణకు బ్లాంకెట్ ఎన్‌వోసి ఇస్తే దాని ద్వారా కోటిన్నర ఎకరాలకు నీళ్లు అందించగలుగుతామని అన్నారు. దేశ రాజధాని ఢల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్ తో సమావేశమయ్యారు. పోలవరం , బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వొద్దని ఫిర్యాదు చేశారు. భేటీ ముగిసిన అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.. బనకచర్ల లింక్ ప్రాజెక్టు చట్ట విరుద్ధమని చెప్పామని.. తమ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటామని కేంద్ర జలశక్తి మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. బనకచర్లపై త్వరలో ..మిగతా 2లో

జస్టిస్ వర్మ నివాసంలో
## నోట్ల కట్టలు నిజమే

తేల్చిన ముగ్గురు సభ్యుల ప్యానెల్

న్యూఢిల్లీ, జూన్ 19 (ప్రభాత ఉదయం)



జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో డబ్బు బయటపడిన మాట నిజమేనని తేలింది. ఇల్లు కాలిన సమయంలో డబ్బుల కట్టలను గుర్తించారు. ఈ క్రమంలో ఇది వాస్తమే అని ముగ్గురు న్యాయమూర్తుల ప్యానెల్ నిర్ధారించింది. ఆయన ఢిల్లీ ..మిగతా 2లో

విదేశీ బాషలను
## దూరం పెట్టే రోజులూ వస్తాయి

మన సంస్కృతిని మన భాషలోనే
అర్థం చేసుకోగలం
పుస్తకావిష్కరణ కార్యక్రమంలో
అమిత్ షా వ్యాఖ్య

న్యూఢిల్లీ, జూన్ 19 (ప్రభాత ఉదయం)



మన దేశాన్ని, మన సంస్కృతిని, మన మతాన్ని అర్థం చేసుకునేందుకు ఏ పరాయి భాష ..మిగతా 2లో

ఖమేనీ ఇక ఎంత మాత్రం
## ఈ భూమ్మీద ఉండడానికి వీల్లేదు

ఇజ్రాయెల్ భీకర ప్రతిజ్ఞ
టెల్ అవీవ్ సమీపంలో
ఆసుపత్రిపై ఇరాన్ క్షిపణి దాడి
ఖొమేనీని వదిలిపెట్టబోమని
ఇజ్రాయెల్ రక్షణ మంత్రి హెచ్చరిక
ఆసుపత్రిపై దాడి యుద్ధ నేరమన్న
ఇజ్రాయెల్
సైనిక స్థావరమే లక్ష్యమని
ఇరాన్ వివరణ



2

కేబినేట్ నిర్ణయించకుండా
## పనులు చేపడతారా?

సిఎం రేవంత్ రెడ్డికి ఈ విషయం తెలియదా
కాళేశ్వరం కూడా కేబినేట్ నిర్ణయం మేరకే జరిగింది
ప్రాజెక్టులు కట్టడం వేరు..అవినీతి చోటు చేసుకోవడం వేరు
అందుకే కాళేశ్వరం అవినీతిపై సిబిఐ విచారణను కోరుతున్నాం
సిఎం రేవంత్ వ్యాఖ్యలపై ఎంపి ఈటెల రాజేందర్ వ్యాఖ్య




హైదరాబాద్, జూన్ 19 (ప్రభాత ఉదయం)

సుందిళ్ళ, అన్నారం, మేడిగడ్డ ప్రాజెక్టులు రీ డిజైన్ లో కేసీఆర్ చేర్చారు.. అవినీతి జరిగితే విచారణ జరపండి, విచారణ జరిగినా చర్యలు తీసుకుంటారాని నమ్మకం లేదు, అందుకే సీబీఐ విచారణ చేయాలని డిమాండ్ చేస్తునమామని బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ అన్నారు. ప్రాజెక్టులు రాజకీయ పార్టీలకు ఏటిఎంలుగా మారాయని ఎంపీ ఈటల తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ స్పందించారు. ఈ సందర్భంగా కేబినెట్‌లో ఆమోదం లేకుండా ఏమి జరగదు.. ఆయన మంత్రి వర్గంలో ఉన్నవారే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు, ఈ విషయం వారిని అడగవచ్చని సూచించారు. కేసీఆర్ మొదలు పెట్టిన ప్రాజెక్ట్ అని నేను చెప్పాను, అది ఎప్పుడు మొదలయ్యిందో తెలుసుకోవాలని పేర్కొన్నారు. అయితే, మొదట పిల్లర్లు రిపేర్ చేసి నీళ్లు ఇచ్చే పని పెట్టుకోండని రాష్ట్ర ప్రభుత్వానికి ఎంపీ ఈటల రాజేందర్ ..మిగతా 2లో


భారత్, పాక్
కాల్పుల విరమణలో
## నా జోక్యం లేదు

మోదీ వ్యాఖ్యలతో ట్రంప్ యూ టర్న్

వాషింగ్టన్, జూన్ 19 (ప్రభాత ఉదయం)



భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందాన్ని కుదిర్చింది తానేనంటూ ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదే పాట పాడిన ట్రంప్ నాలుక మడతేశారు. తూచ్ నేను కాదంటూ ప్రకటించారు. ట్రంప్ వ్యాఖ్యలపై స్పందించిన భారత ప్రధాని మోదీ ఈ ఒప్పందంలో అమెరికా ప్రమేయమేదీ లేదని తేల్చి చెప్పారు. ఈ క్రమంలో దీనిపై మరోసారి మాట్లాడిన ట్రంప్.. ఎట్టకేలకు వాస్తవాన్ని అంగీకరించారు. ఇందులో తన జోక్యమేమీ లేదని.. భారత్-పాక్ దేశాలే ..మిగతా 2లో



భయం నీడలో
## టెహ్రాన్ ప్రజలు

కిక్కిరిసిన షెల్టర్ జోన్లు
ఫోన్ కాల్స్, మెసేజింగ్‌కు అంతరాయం
ఇజ్రాయెల్ దాడులతో అలుముకున్న ఆందోళనలు
నగరంలో షెల్టర్ జోన్లుగా మెట్రో స్టేషన్లు, స్కూళ్లు, మసీదులు
అక్కడే గంటల తరబడి గడుపుతున్న ప్రజలు
టెలీ కమ్యూనికేన్ వ్యవస్థలో అంతరాయం

టెహ్రాన్, జూన్ 19 (ప్రభాత ఉదయం)

ఇరాన్ రాజధాని టెహ్రాన్‌ను ఇజ్రాయెల్, అమెరికా లక్ష్యంగా చేసుకున్నాయి. నగరాన్ని వీడి వెళ్లిపోవాలని ఇప్పటికే అక్కడి ప్రజలకు అల్టిమేటం ఇచ్చాయి. మరోవైపు ఇజ్రాయెల్ వైమానిక దాడులు తీవ్రరూపు దాల్చాయి. దీంతో టెహ్రాన్‌లోని ప్రజలు అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని కాలం వెళ్లదీస్తున్నారు. ఏ క్షణంలో ఎటువైపు ఇజ్రాయెల్ బాంబులు, డ్రోన్లు పడతాయో అర్థం కాక భయం భయంగా జీవిస్తున్నా రు. ఇంటర్నెట్ సర్వీసులను ఇరాన్ ప్రభుత్వం ఇప్పటికే ఆపేసింది. ఫోన్ కాల్స్, మెసేజింగ్ సర్వీసులూ ..మిగతా 2లో

# బేసిన్ల మీద అవగాహన లేని సీఎం రేవంత్

**మొదటి పేజీ తరువాయి...**

తీసుకెళ్లు అని మా ఎంపీ స్పష్టంగా చెప్తే సీఎం మాత్రం రాజకీయ వేదికగా మార్చారు అని హరీశ్‌రావు మండిపడ్డారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సెటైర్లు వేశారు. బహుషా బ్యాగుల మీద ఉన్న నాలెడ్జ్.. బేసిన్ల మీద లేదని రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు విమర్శించారు. బేసిన్ల మీద బేసిక్ నాలెడ్జ్ లేకుండా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు మీద నిన్న రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు రాష్ట్ర ప్రజలు చూశారు. గత కొతకాలంగా బనకచర్లను అడ్డుకోండని మేం మాట్లాడితే.. బొడిగుండుకు, మోకాలికి ముడిపెట్టినట్టుగా నిన్న రేవంత్ రెడ్డి మాట్లాడారు. అసలు విషయాన్ని పక్కనపెట్టి సొల్లు వాగుడు వాగారు ముఖ్యమంత్రి. బేసిన్ల గురించి బేసిక్ నాలెడ్జ్ లేకుండా మాట్లాడారు. ఆయనకు బహుషా బ్యాగుల మీద మంచి నాలెడ్జ్ ఉన్నట్టుంది కానీ బేసిన్ల మీద నాలెడ్జ్ లేదని నిన్నటి పీపీటీతో స్పష్టమైపోయింది. పీపీటీ పెట్టి మరి రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి తమ అజ్ఞానాన్ని బయటపెట్టుకున్నారు. దీంతో రాష్ట్రం పరువు పోయింది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి కనీసం బేసిక్ నాలెడ్జ్ లేకుండా ఉంటారా..?



అని రాష్ట్ర ప్రజలు నవ్వుకునే పరిస్థితి ఏర్పడింది. సీఎం ఇంత అజ్ఞానంగా ఉంటాడా..? అని దేశం ముందు పరువు పోయే పరిస్థితి వచ్చింది. సీఎంకు, ఉత్తమ్‌కు కనీస జ్ఞానం లేకపోవడం ఈ రాష్ట్రానికి పట్టిన దౌర్భాగ్యం. రేవంత్ రెడ్డి అంతులేనటువంటి అజ్ఞానంతో, మూర్తీభవించిన మూర్ఖత్వంతో నిన్న మాట్లాడారు. విషాదం ఏంటంటే.. దేవాదుల ఏ బేసిన్‌లో ఉందని రేవంత్ రెడ్డి అడుగుతాడు. దేవాదుల ఏ బేసిన్‌లో ఉందో తెలియదు.. బనకచర్ల ఏ బేసిన్‌లో కడుతున్నారో ఆయనకు తెలియదు. అసలు సీఎం రేవంత్ ఏం చేస్తున్నట్లు.? బనకచర్ల మీద ఏపీ ఆరు నెలల నుంచి పని చేస్తూ.. కేంద్ర ఆర్థిక మంత్రికి ఉత్తరాలు రాస్తూ.. కేంద్ర జలవనరుల శాఖ మంత్రిని కలుస్తూ ముందుకు పోతుంటే.. సీఎం అమాయకంగా బనకచర్ల ఏ బేసిన్‌లో ఉంది అని అడుగుతున్నాడు. దీని బట్టి తెలంగాణ సాగునీటి ప్రాజెక్టుల విషయంలో రేవంత్ రెడ్డికి ఉన్న చిత్తశుద్ధి ఏంటో అర్థమైపోతోంది అని హరీశ్‌రావు అన్నారు. ÷ళివంత్ రెడ్డి లాగా నేను విజ్ఞతను పొగొట్టుకునే వ్యక్తిని కాదు. రేవంత్ రెడ్డి కుసంస్కారి. సంస్కారం లేని వ్యక్తి. మాట్లాడితే సొల్లు.. ఎదుటి వారిమీద బురద జల్లడం, నోటికొచ్చినట్టు వదరుబోతు తనంతో మాట్లాడడం. మాకేమో కొన్ని ఎథిక్స్ ఉన్నాయి. క్యారెక్టర్‌తో ఉన్నాం. ఉద్యమాలు, పోరాటాల నుంచి వచ్చినోళ్లం.. నీలాగా అడ్డమైన తొక్కుళ్లు తొక్కుకుంటూ వచ్చినోళ్లం కాదు. ఈయనకు బేసిక్స్ తెలియవు.. బేసిన్స్ తెలియవు అని నేను ఉట్టిగా అనలేదు. దేవాదుల ఏ బేసిన్‌లో ఉందని సామాన్య రైతును అడిగినా, స్కూల్ పిల్లగాడిని అడిగినా.. గోదావరి మీద కట్టిండ్రు అని చెప్తరు. సీఎం రేవంత్‌కు దాని మీద జ్ఞానం లేకపోవడం శోచనీయం. రేవంత్ రెడ్డి తెలుసుకోవాల్సింది ఏందంటే.. బూతులు తెలుసుకున్నంత సులువు కాదు.. బేసిన్ల గురించి తెలుసుకోవడం. బూతులు మాట్లాడినంత సులువు కాదు.. బేసిన్ల గురించి అర్థం చేసుకోవడం రేవంత్ రెడ్డి గారు. నీ చిల్లర రాజకీయాలతో నీ అజ్ఞానాన్ని బయట పెట్టుకుని రాష్ట్రం పరువు తీశావు అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.



## భారత్, పాక్ కాల్పుల విరమణలో నా జోక్యం లేదు

**మొదటి పేజీ తరువాయి...**

ఉద్రిక్తతలను పరిష్కరించుకున్నాయని అన్నారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌కు ట్రంప్ విందు ఇచ్చిన అనంతరం ఓవల్ ఆఫీసులో వీరిద్దరూ మీడియా ముందుకువచ్చారు. ఈసందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ.. 'చాలా తెలివైన ఇద్దరు వ్యక్తులు యుద్ధాన్ని కొనసాగించకూడదని నిర్ణయించారు. లేదంటే ఆ పరిస్థితులు అణుయుద్ధానికి దారితీసేవే. ఆ రెండూ అణుశక్తి కలిగిన దేశాలు. అందుకే ఉద్రిక్తతలను పరిష్కరించుకున్నాయని పేర్కొన్నారు. అంతేగాక.. భారత్, పాకిస్థాన్‌తో అమెరికా వాణిజ్య ఒప్పందాలపై తాము పనిచేస్తున్నట్లు వెల్లడించారు. భారత్, పాకిస్థాన్ మధ్య గత నెలలో జరిగిన కాల్పుల విరమణ ఒప్పందంలో అమెరికా ప్రమేయమేమీ లేదని మోదీ తేల్చి చెప్పిన సంగతి తెలిసిందే. ఇది రెండు దేశాల సైన్యం చర్చలు జరిపి తీసుకున్న నిర్ణయమని, మధ్యవర్తి ఎవరూ లేరని స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని తాను స్వయంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకే ఫోన్‌లో చెప్పానని మోదీ తెలిపారు. తమ వ్యవహారాల్లో ఇతరుల జోక్యాన్ని భారత్ ఎన్నటికీ అంగీకరించబోదని స్పష్టం చేశారు. మోదీతో ఫోన్‌లో చర్చల అనంతరం కూడా ట్రంప్ తొలుత పాత పాటే పాడారు. 'మంచిది. నేను యుద్ధాన్ని ఆపా. పాకిస్థాన్‌పై నాకు ప్రేమ ఉంది. మోదీ అత్యద్భుత వ్యక్తి అని భావిస్తున్నా' అని పేర్కొన్నారు. ఆ తర్వాత 24 గంటలు గడవకముందే అమెరికా అధ్యక్షుడు దీనిపై వెనక్కి తగ్గడం గమనార్హం.

## ఖమేనీ ఇక ఎంత మాత్రం ఈ భూమ్మీద ఉండడానికి వీల్లేదు

**మొదటి పేజీ తరువాయి...**

ఇరాన్‌లోని వ్యూహాత్మక ప్రాంతాలపై దాడులు పెంచాలని ఇజ్రాయెల్ ఆదేశం ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రరూపం దాల్చాయి. ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీని అంతమొందించి, ఆయన పాలనకు చరమగీతం పాడతామని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. టెల్ అవీవ్ సమీపంలోని ఓ ఆసుపత్రిపై ఇరాన్ క్షిపణి దాడి ఘటన అనంతరం ఆయన ఈ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఈ దాడిలో కనీసం 47 మంది గాయపడినట్లు ఇజ్రాయెల్ సహాయక బృందాలు నివేదించాయి.

"పిరికి నియంత ఖమేనీ తన సురక్షిత బంకర్‌లో దాక్కుని ఇజ్రాయెల్‌లోని ఆసుపత్రులు, నివాసాలపై క్షిపణులు ప్రయోగిస్తున్నాడు. ఇది అత్యంత తీవ్రమైన యుద్ధ నేరం. దీనికి ఖమేనీ పూర్తి బాధ్యత వహించాల్సిందే. ఆయనను వదిలిపెట్టే ప్రసక్తే లేదు. ఖమేనీ ఇక ఎంతమాత్రం ఈ భూమ్మీద ఉండడానికి వీల్లేదు" అని కాట్జ్ 'ఎక్స్' వేదికగా తీవ్ర స్వరంతో హెచ్చరించారు. ఇజ్రాయెల్‌కు పొంచి ఉన్న ముప్పును తొలగించడానికి, ఖమేనీ పాలనను బలహీనపరిచేందుకు టెహ్రాన్‌లోని ప్రభుత్వ, వ్యూహాత్మక లక్ష్యాలపై దాడుల తీవ్రతను పెంచాలని తాను, ప్రధానమంత్రి కలిసి ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్)ను ఆదేశించినట్లు ఆయన వెల్లడించారు.

మరోవైపు, ఈ ఆరోపణలను ఇరాన్ ఖండించింది. తాము ఆసుపత్రిని లక్ష్యంగా చేసుకోలేదని, సమీపంలోని ఇజ్రాయెల్ సైనిక, గూఢచార స్థావరమే తమ లక్ష్యమని స్పష్టం చేసింది. ఆసుపత్రికి కేవలం పేలుడు తరంగాల ప్రభావం మాత్రమే తగిలిందని ఇరాన్ ప్రభుత్వ వార్తా సంస్థ ఐఆర్‌ఎన్‌ఏ పేర్కొంది.

ఇదిలా ఉండగా, ఇరు దేశాల మధ్య దాడులు, ప్రతిదాడులు తీవ్రస్థాయిలో కొనసాగుతున్నాయి. ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో పలువురు సీనియర్ ఇరాన్ సైనిక అధికారులు, అణు శాస్త్రవేత్తలు మరణించినట్లు, ఇరాన్‌లోని అణు మౌలిక సదుపాయాలు, ముఖ్యంగా టెహ్రాన్‌లోని 50కి పైగా లక్ష్యాలు ధ్వంసమైనట్లు వార్తలు వస్తున్నాయి. ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా సైనిక జోక్యం చేసుకుంటే తీవ్ర పరిణామాలుంటాయని ఇరాన్ హెచ్చరించింది. తమ దేశం ఎన్నటికీ లొంగిపోదని, బెదిరింపులకు భయపడబోమని ఖొమేనీ ఓ టెలివిజన్ ప్రసంగంలో స్పష్టం చేశారు. ప్రస్తుత పరిస్థితులు మరింత తీవ్రమైన ఘర్షణలకు దారితీసే అవకాశం ఉందని అంతర్జాతీయ పరిశీలకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## జస్టిస్ వర్మ నివాసంలో నోట్ల కట్టలు నిజమే

**మొదటి పేజీ తరువాయి...**

హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేస్తున్న వేళ అధికారిక నివాసంలో పెద్ద సంఖ్యలో కాలిపోయిన నోట్ల కట్టలను గుర్తించారు. దీనిపై ప్యానెల్ తాజాగా 60 పేజీల నివేదిక ఇచ్చింది. ఈ ఏడాది మార్చి 14న ఢిల్లీలోని జస్టిస్ యశ్వంత్‌వర్మ అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం చోటుచేసుకోగా.. ఈ ఘటనలో భారీ మొత్తంలో కాలిన నోట్ల కట్టలు బయటపడటం కలకలం రేపింది. ఈ ఘటన అనంతరం మార్చి 28న సుప్రీంకోర్టు కొలీజియం జస్టిస్ యశ్వంత్‌వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసి.. ఆయనకు ఎలాంటి న్యాయపరమైన బాధ్యతలు అప్పగించొద్దని సూచించింది. నోట్ల కట్టల ఘటనపై సుప్రీంకోర్టు ముగ్గురు న్యాయమూర్తులతో విచారణ కమిటీని నియమించింది. ఇది నిజమేనని ధ్రువీకరించిన త్రిసభ్య కమిటీ సంబంధిత నివేదికను సుప్రీంకోర్టుకు అందించింది. ఇందులో 30 తుగ్లక్ క్రిసెంట్ రోడ్డులోని న్యాయమూర్తి అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం జరిగిన సమయంలో నోట్ల కట్టలను గుర్తించడం వాస్తవమేనని పేర్కొంది. దీనికి ఆ సొమ్ములున్న స్టోరూమ్ నియంత్రణ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా జస్టిస్ వర్మ లేదా అతని కుటుంబసభ్యుల అధీనంలోనే ఉందని అభిప్రాయపడిరది. దీనికి సంబంధించి బలమైన ఆధారాలు ఉన్నట్లు వెల్లడిరచింది. అక్కడ అగ్నిప్రమాదంలో దగ్ధమైన నోట్లను మార్చి 15వ తేదీ తెల్లవారుజామున అక్కడినుంచి తొలగించడమే దీనికి బలమైన సాక్ష్యమని వెల్లడిరచింది. అసలు ఈ నోట్లను జస్టిస్ వర్మ లేదా ఆయన కుటుంబసభ్యుల స్టోరూమ్‌లో ఉంచడం అనుమానాస్పదంగా ఉందని అభిప్రాయపడిరది. కాలిపోయిన నోట్లు చిన్న నోట్లు లేదా తక్కువ మొత్తం కాదని వెల్లడిరచింది. తమకు లభించిన ఎలక్ట్రానిక్, ప్రత్యక్ష ఆధారాలను దృష్టిలో ఉంచుకొని సీజేఐ ఆరోపణలు నిజమేనని తేలుతోందని నివేదిక వెల్లడిరచింది. అలహాబాద్ హైకోర్టు జస్టిస్‌గా ఉన్న వర్మను విధుల నుంచి తొలగించడానికి ఈ ఆధారాలు సరిపోతాయని అభిప్రాయపడిరది. జస్టిస్ వర్మపై దర్యాప్తులో భాగంగా 10 రోజులపాటు 55 మంది సాక్షులను విచారించారు. వారి వాంగ్మూలాలను వీడియోలో చిత్రీకరించారు. ఈ వ్యవహారంలో జస్టిస్ వర్మ కుమార్తె దియా, ఆయన ప్రైవేటు కార్యదర్శి రాజేందర్‌సింగ్ కార్కి తదితరులను కూడా ప్యానెల్ విచారించింది. అగ్నిమాపక సిబ్బంది తమ నివేదికలో నోట్ల వివరాలు నమోదు చేయకుండా రాజేందర్‌సింగ్ అడ్డుకొన్నట్లు తెలిసింది. కానీ, ఆ ఆరోపణలను ఆయన తిరస్కరించారు.

## కేబినేట్ నిర్ణయించకుండా పనులు చేపడతారా?

**మొదటి పేజీ తరువాయి...**

సూచించారు. ప్రాజెక్టులు కట్టడం తప్పు కాదు, వాటి పేరుతో అక్రమాలు చేయడం తప్పు అన్నారు. కేబినెట్ ఆమోదం లేకుండా ఇంత పెద్ద ప్రాజెక్ట్ నిర్మాణం జరుగుతుందా అని ప్రశ్నించారు. ప్రతి నిర్ణయం కేబినెట్ రాటిఫికేషన్ జరుగుతుంది.. కాళేశ్వరం ప్రాజెక్టుకు అన్ని డాక్యుమెంట్స్ మీకు పంపిస్తాను అని చెప్పుకొచ్చారు. మీ డిపార్ట్‌మెంటో ఏ నిర్ణయం తీసుకోవాలి అనుకున్నా.. కేబినెట్ లో పెట్టండి అని కేసీఆర్ చెప్పే వారు ఇది నిజం కాదంటే నేను దేనికైనా సిద్ధం అని పేర్కొన్నారు. ప్రాజెక్టు నిర్మించడం, అవినీతి వేరువేరుగా చూడాలి.. ప్రాజెక్ట్ నిర్మించాలి కానీ వాటిని అడ్డం పెట్టుకొని సంపాదించడాన్ని మా పార్టీ వ్యతిరేకిస్తుందని బీజేపీ ఎంపీ ఈటల చెప్పారు. ఇక, తెలంగాణ ఉద్యమం నీళ్లు, నిధులు, నియామకాల కోసం సాగిందని ఈటల రాజేందర్ తెలిపారు. నేను జైళ్లకు పోయిన, నా రక్తం చిందిది, పెట్రోల్ మంటల్లో యువత కాలిపోయింది, ఫలితంగా వచ్చిన తెలంగాణలో ప్రాజెక్ట్ కట్టాలా వద్దా? అని ప్రశ్నించారు. అనేక ప్రాజెక్టులు కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే మొదలు పెట్టారు కానీ పూర్తిచేయలేదు.. జలయజ్ఞంలో భాగంగా ప్రాణహిత- చేవెళ్ల ఐదేళ్లలో పూర్తి చేసే ప్రాజెక్టేనా కదా?.. ఎందుకు పూర్తి చేయలేదన్నారు. కమీషన్ త్వరగా పూర్తి చేయాలి అవినీతి నిగ్గు తేల్చాలి.. బీజేపీ అయితే సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తుంది.. బీజేపీ ప్రాజెక్ట్స్ కట్టడానికి వ్యతిరేకం కాదు.. అధికారం అడ్డం పెట్టుకొని టెండర్లు లేకుండా పనులు పంచుకోవడం తప్పు అని ఎంపీ ఈటల పేర్కొన్నారు.



## బనకచర్ల ప్రాజెక్టు అంశంలో అభ్యంతరాలు

**మొదటి పేజీ తరువాయి...**

తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశం నిర్వహిస్తామని కేంద్రమంత్రి చెప్పారని, గోదావరిలో 1000 టీఎంసీలు, కృష్ణాలో 500 టీఎంసీలు తెలంగాణకు బ్లాంకెట్ ఎన్‌వోసి ఏపీ రాసివ్వాలని కోరామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. దానికి కేంద్రం ప్రభుత్వం ఆమోదం తెలపాలన్నారు. అప్పుడే తాము బనకచర్లపై ఏపీ ప్రభుత్వంతో చర్చలు జరుపుతామని స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్ర పర్యావరణ శాఖ అనుమతులు తప్పనిసరి అని, ఇప్పటి వరకు ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్‌ను కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వలేదని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులకు త్వరితగతిన ఆమోదాలు లభిస్తున్నాయని, తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన అనేక ప్రాజెక్టులు వేగవంతంగా నిర్మాణం చేయాలనుకున్నా.. ప్రాజెక్టులు అనుమతులు నెమ్మదిగా అవుతున్నాయని మంత్రి అన్నారు. అయితే తమ అభ్యంతరాలపై కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ అన్ని విధాలుగా హామీ ఇచ్చారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా మూసి పునర్జీవం కోసం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారన్నారు. తెలంగాణకు అన్యాయం జరగకుండా అన్ని విధాల చర్యలు చేపడతామని చెప్పారన్నారు. బనకచర్ల ప్రాజెక్టు అంశంలో వీల్కెతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## విదేశీ బాషలను దూరం పెట్టే రోజులూ వస్తాయి

**మొదటి పేజీ తరువాయి...**

సరిపోదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. మాతృభాషలోనే దీనిని అర్థం చేసుకోగలమని అన్నారు. విదేశీ భాషలతో సంపూర్ణ భారతీయ భావనను ఊహించుకోలేమన్నారు. విదేశీ భాషలకు సంబంధించి కేంద్ర మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయని, అలాంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేవన్నారు. మన దేశ భాషలే మన సంస్కృతికి రత్నాలని పేర్కొన్న ఆయన.. అవి మనుగడలో లేకుంటే నిజమైన భారతీయులుగా ఉండలేమని వ్యాఖ్యానించారు. మాజీ ఐఏఎస్ అశుతోష్ అగ్నిహోత్రి రాసిన ఓ పుస్తకాన్ని ఆవిష్కరించిన సందర్భంగా అమిత్ షా ఈ విధంగా మాట్లాడారు. ఈ దేశంలో ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయి. అటువంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేవు. మన దేశ భాషలే మన సంస్కృతికి మూలాలు. మన భాషలే లేకుంటే మనం నిజమైన భారతీయులుగా ఉండలేం. దేశ భాషా వారసత్వాన్ని పునరుద్ధరించే సమయం ఆసన్నమైంది. ఇందుకోసం ప్రయత్నం చేయాలని అమిత్ షా పిలుపునిచ్చారు. అయితే, ఇది ఎంత కష్టమో తనకు తెలుసని, అయినప్పటికీ ఇందులో భారత సమాజం విజయం సాధిస్తుందన్న విశ్వాసం ఉందన్నారు. మన దేశంతోపాటు ప్రపంచాన్ని కూడా మన సొంత భాషలతోనే నడిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఐఏఎస్ అగ్నిహోత్రి మాట్లాడుతూ.. కేంద్ర సర్వీసు ఉద్యోగులకు ఇచ్చే శిక్షణలో మార్పు ఎంతో అవసరమని అన్నారు.

# భయం నీడలో టెహ్రాన్ ప్రజలు

**మొదటి పేజీ తరువాయి...**


సక్రమంగా పనిచేయడం లేదు. అవి కూడా ఏ క్షణమైనా ఆగిపోవచ్చని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

ఇప్పటికే వలస వెళ్లిపోయిన వేలాది మంది

ఇరాన్ గగనతలంపై ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు స్వేచ్ఛగా తిరుగుతుండటం వల్ల టెహ్రాన్ ప్రజల టెన్షన్ మరింత పెరిగిపోయింది. ఈ పరిస్థితుల్లో గత మూడు రోజుల వ్యవధిలో నగరం నుంచి వేలాది మంది వలస వెళ్లిపోయారు. వారంతా టెహ్రాన్ శివారు ప్రాంతాలు, కాస్పియన్ సముద్ర పరిసర ప్రాంతాలు, అర్మేనియా, తుర్కియే లకు తరలివెళ్లినట్లు తెలిసింది. మరెంతో మంది ప్రస్తుతం టెహ్రాన్‌ను వీడి వెళ్తున్నారు. వీరి వాహనాల రద్దీతో నగరంలో ఎక్కడ చూసినా ట్రాఫిక్ జామ్‌లే కనిపిస్తున్నాయి. అయితే వృద్ధులు, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారిని కుటుంబీకులు వెంటనే నగరం నుంచి తీసుకెళ్లలేకపోతున్నారు.

కిక్కిరిసిన మెట్రో స్టేషన్లు, స్కూళ్లు, మసీదులు

ఇప్పటికే టెహ్రాన్‌లోని చాలా ఏరియాలు ఇజ్రాయెల్ దాడుల్లో ధ్వంసమయ్యాయి. దీంతో ఆయా ప్రాంతాల ప్రజలకు ప్రాణ భయం పట్టుకుంది. అయితే సొంత ఊరిని వదిలి వెళ్లేందుకు చాలామందికి మనసొప్పడం లేదు. అలాంటి వాళ్లంతా నగరంలోని మెట్రో స్టేషన్లు, స్కూళ్లు, మసీదుల్లో తలదాచుకుంటున్నారు. ఎందుకంటే వీటినే ఇరాన్ ప్రభుత్వం షెల్టర్ జోన్లుగా ప్రకటించింది. ఇవన్నీ ప్రస్తుతం జనంతో



కిక్కిరిసి కనిపిస్తున్నాయి. ఒకవేళ ఇలాంటి చోట్ల ఇజ్రాయెల్ దాడులు జరిపితే భారీ ప్రాణనష్టం జరిగే ముప్పు ఉంది. నగర ప్రజలు రోజూ సగటున 12 గంటలకుపైగా మెట్రో స్టేషన్లు, స్కూళ్లు, మసీదుల్లోనే బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. తమ భవిష్యత్ ఏమిటో వారికి అర్థం కావడం లేదు. రాబోయే రోజుల్లో ఏం జరుగుతుందో టెహ్రాన్ ప్రజలకు అంతుచిక్కడం లేదు.

భారీ భవంతులున్నా షెల్టర్లు కరువు

1980వ దశకంలో ఇరాన్ - ఇరాక్ యుద్ధం జరిగే సమయానికి టెహ్రాన్‌లోని దాదాపు ప్రతీ ఇంటిలో బేస్‌మెంట్ భాగం ఉండేది. యుద్ధ పరిస్థితుల్లో ప్రజలు వాటిలో దాచుకునేవారు. గత కొన్నేళ్లలో నగరంలో నిర్మితమైన కొత్తరకం భారీ భవనాల్లో బేస్‌మెంట్లు, షెల్టర్లు వంటి ఏర్పాట్లే లేవు. ఇజ్రాయెల్ తరహాలో ఇరాన్ ప్రభుత్వం ప్రత్యేకంగా సురక్షిత షెల్టర్ జోన్లను నిర్మించలేదు. ప్రస్తుత యుద్ధంలో ఈ లోటు టెహ్రాన్ ప్రజలకు తెలిసొస్తోంది. 1980వ దశకంలో ఇరాన్ యుద్ధాలను ఎదుర్కొన్న సమయాల్లో టెహ్రాన్ పరిధిలో ఎయిర్ రైడ్ డ్రిల్స్ జరిగేవి. దాడి ముప్పు ఉన్నప్పుడు సైరన్లు మోగేవి. కానీ ఇప్పుడు ఇవి రెండూ సక్రమంగా, నమ్మదగిన విధంగా జరగడం లేదని పలువురు నగర ప్రజలు ఓ అంతర్జాతీయ వార్తా సంస్థకు చెప్పారు. మరోవైపు ఇజ్రాయెల్ దాడులకు భయపడి చాలా మీడియా సంస్థలు యుద్ధ ఘటనల కవరేజీని ఆపేశాయని తెలుస్తోంది. దీంతో ఇరాన్‌లో ఏం జరుగుతుందో వెంటనే ప్రపంచానికి తెలిసే అవకాశం లేకుండాపోయిందని పరిశీలకులు అంటున్నారు.

రేపు బతికి ఉంటామో లేదో తెలియట్లేదు : షిరీన్, టెహ్రాన్ నగర వాస్తవ్యురాలు

'టెహ్రాన్‌లో ఇప్పుడు ఫోన్ కాల్స్ చేయడం, మెసేజ్‌లను పంపడం కూడా కష్టతరంగా మారింది. మేం చేసే కాల్స్, మెసేజ్‌లే చివరివి అవుతాయని అనిపిస్తోంది. ఫలితంగా మా కుటుంబీకులు, బంధువులతో మనసారా మాట్లాడుకోలేకపోతున్నాం. అసలు రేపు మేం బతికి ఉంటామో లేదో అర్థం కావడం లేదు. ఇప్పటికే చాలామంది వలస వెళ్లిపోయారు. నగరం వదిలి వెళ్లిపోవడం అనేది పరిష్కారం కాదని నా ఉద్దేశం. కొంతమంది టెహ్రాన్వాసులు ఇరాన్ పాలకులను వ్యతిరేకిస్తున్నారు. అయితే నగరంపై ఇజ్రాయెల్ దాడులను వ్యతిరేకిస్తున్నారు' అని టెహ్రాన్కు చెందిన షిరీన్ చెప్పుకొచ్చారు.

# ఆర్టీసీ బస్సు చక్రాల క్రింద నలిగి 7 నెలల గర్భిణీ దుర్మరణం

బుద్వేల్, జూన్ 19(ప్రభాత ఉదయం) : రోడ్డు ప్రమాదంలో 7 నెలల గర్భిణీ గురువారం మద్యాహ్నం దుర్మరణం చెందింది. వివరాలు ఈ విదంగా ఉన్నాయి.. వికారాబాద్ జిల్లా కు చెం దిన సయ్యద్ జమీర్, అస్రా ఫాతిమ లు భార్యభర్తలు. ప్రస్తుతం వీరు బాలాపూర్ లో నివాసం ఉ ంటున్నారు. ఆస్రా పాతిమా 7 నెలల గర్భినీ కావడంతో అమెను, నాలుగు సంవత్సరాల కుమార్తెను భర్త జమీర్ తన టీఎస్ 07 జీపీ 4768 స్కూటీపై గురువారం పిల్లర్ నెంబర్ 90 జ్యోతినగర్ వద్ద గల బట్టర్ ఫ్లై అసుపత్రిలో చూపించుకుని తిరిగి బాలాపూర్ వెళుతున్నారు. వారు అత్తాపూర్ నుంచి హైదర్ గూడ , ఉప్పర్ పల్లి పిల్లర్ నెంబర్ 199 డీ మార్ట్ వద్దకు రాగానే అక్కడ ఓ కారు పార్కు చేసి ఉంది. అ కారు డోర్ ను సడన్ గా లోపల ఉన్న వ్యక్తులు తెరవగా, స్కూటీపై వెళుతున్న సయ్యద్ జమీర్ కు తగిలి స్కూటీపై ఉన్న జమీర్‌తో పాటు అస్రా ఫాతీమా. ఆయన కకుమార్తె క్రింద పడిపోయారు. వెనుకాల వస్తున్న బండ్లగూడ ఆర్టీసీ బస్సు డి. పో కు చెందిన 300 నెంబర్ రూట్ బస్సు ( టీఎస్ 03జెడ్ 0353 ) వారిని ఢీ కోటింది. ఈ ప్రమాదంలో వెనుకాల కూర్చున్న ఆస్రా పాతిమా కు బస్సు ఢీ కొంది. ప్రమాదంలో ఆమె అక్కడిక్కడే మరణించింది. అత్తాపూర్ ఇన్స్ పెక్టర్ నాగేశ్వర్ రావు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చ్యూరీకి తరలించారు. ఆర్టీసీ బస్సును స్వాధీనం చేసుకున్నారు. డ్రైవర్ పై కేసు నమోదు చేసిన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



బస్సు చక్రాల కింద పడి మరణించిన ఆస్రా ఫాతిమా




ప్రమాదానికి కారణమైన బస్సు



## దేశానికి రాహుల్ గాంధీ నాయకత్వం ఎంతో అవసరం

### పీసీసీ ప్రధాన కార్యదర్శి సానెం శ్రీనివాస్ గౌడ్

### ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

### ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ..

రాజేంద్రనగర్,జూన్ 19 (ప్రభాత ఉదయం) దేశ ప్రజలకు రాహుల్ గాంధీ నాయకత్వం అవసరమని,కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాలను అడ్డుకొని రక్షించేది కాంగ్రెస్ పార్టీయేనని టిపిసిసి ప్రధాన కార్యదర్శి సానెం శ్రీనివాస్ గౌడ్ అన్నారు.కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కాటేదాన్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ...దేశ ప్రజల ఐక్యత కోసం రాహుల్ గాంధీ జోడో యాత్ర ద్వారా కృషి చేశారన్నారు.యాత్రలో ఇచ్చిన హామీ మేరకు జనగణలో కులగనన చేపట్టాలని కేంద్రంపై ఒత్తిడి తెచ్చి కుల గననకు ఆమోదం తెలిపేలా రాహుల్ గాంధీ కృషి చేశారని గుర్తు చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిత్యవసర సరుకుల ధరలను పెంచి పేదవారిపై భారం మోపుతుందని, దేశంలో కుల మతాల గొడవలు సృష్టించి ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీన పరుస్తుందని విమర్శించారు. ప్రజా వ్యతిరేక విధానాలను అడ్డుకొని పార్లమెంటులో ప్రజల పక్షాన నిలిచిన గొప్ప నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీతోనే దేశ ప్రజలకు రక్షణ సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ గౌడ్, మామిడి చెట్టు శ్రీనివాస్, ఓం ప్రకాష్, నిహాల్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఏఐసీసీ అధినేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

రాజేంద్రనగర్,జూన్ 19 (ప్రభాత ఉదయం) కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ నివాసంలో ఆ పార్టీ నాయకులు,కార్యకర్తలు గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా డివిజన్ పార్టీ సీనియర్ నాయకులు ట్టి.ప్రేమ్ గౌడ్ మాట్లాడుతూ...దేశంలోని సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ ప్రజల పక్షాన నిలబడుతున్న ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ అని అన్నారు.భారత్ జోడో యాత్ర ద్వారా అందరికీ చేరువై అన్ని వర్గాల సమస్యలను తెలుసుకొని తెలంగాణలో కులగణన ద్వారా అన్ని వర్గాలకు న్యాయం చేశారని అన్నారు.రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు మరిన్ని జరుపుకోవాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో అడికే అర్జున్,ధనుంజయ,బాస శ్రీనివాస్,మహమ్మద్ తాజుద్దీన్, ఖాలీల్,సరికొండ వెంకటేష్,నయీమ్,శ్రీనివాస్ రెడ్డి,బొల్ల వెంకటేష్,లక్ష్మారెడ్డి, ఫయీమ్, మహేష్ గౌడ్,ఓం ప్రకాష్,మామిడి చెట్టు శ్రీనివాస్,భరత్,శ్రీనివాస్, సురేష్,ప్రత్యూష, నారాయణ,యాదయ్య,గోపాల్ రెడ్డి,అనిల్,మదన్ గౌడ్,శరణమ్మ,రాధారెడ్డి,అనిత, లావణ్య,తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న ఎ సదాలక్ష్మి

## కాబోయే దేశ ప్రధాని రాహుల్ గాంధీ: సదాలక్ష్మి

బుద్వేల్, జూన్ 19(ప్రభాత ఉదయం): దేశానికి కాబోయే ప్రధాన మంత్రి రాహుల్ గాంధీ అని టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి ఎ.సదాలక్ష్మి అన్నారు. రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా ఉం డంగడ్డలో ఆమె కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ ప్రతిపక్ష నాయకునిగా దేశం కోసం పోరాడుతున్న విధానాన్ని గుర్తు చేసుకున్నారు. రాజ్యాంగాన్ని కాపాడే గొప్ప నాయకుడు రాహుల్ గాంధీ అని గుర్తు చేశారు. రాబోయే రోజులలో ఆయన దేశానికి ప్రధానమంత్రి కావడం ఖాయమన్నారు.

## నేడు రాజేంద్రనగర్‌లో విద్యుత్ సరఫరాలో అంతరాయం

రాజేంద్రనగర్, జూన్ 18(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో శుక్రవారం వివిధ మరమత్రా నిమిత్తం విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్ తెలిపారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం , ఐ సి ఎం విద్యుత్ ఫీడర్లలో శుక్రవారం 2.30 గంటల నుండి 5.30 సాయంత్రం వరకు రాజేంద్రనగర్ ప్రధాన రహదారి ,ప్రభుత్వ కార్యాలయాలు , ఎస్ సి ఎం, పరిసర ప్రాంతాలు,రాజేంద్రనగర్ నుండి వెలువడే 11 కె.వి రాజేంద్రనగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో శుక్రవారం ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 వరకు చిన్న నిర్వహణ , బలోపేతం పనుల కోసం రాజేంద్రనగర్, బుద్వేల్, జనచైతన్య, బుద్వేల్, కిస్టమ్మ గుట్ట టీచర్స్ కాలనీ గ్రీన్ సిటీ, బ్రుందావన్ కాలనీ బన్సిలాల్ నగర్, పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.




సమస్యలను పరిశీలిస్తున్న రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి

## డివిజన్లో ప్రజా సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం

### రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ , కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

రాజేంద్రనగర్,జూన్19(ప్రభాత ఉదయం) గ్రేటర్ లోనే మైలార్ దేవ్ పల్లి డివిజన్ ను ఆదర్శంగా తీర్చిదిద్దడం జరుగుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.గురువారం రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్ దేవ్ పల్లి డివిజన్ లో అభివృద్ధి పనులలో భాగంగా శాంతినగర్ అయ్యప్ప స్వామి ఆలయం పరిసర ప్రాంతాల్లో నూతనంగా మంజూరైన సీసీ రోడ్డు పనులను తోకల శ్రీనివాస్ రెడ్డి జీహెచ్ఎంసీ అధికారులు,పార్టీ నాయకులతో కలిసి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి పెండింగ్ లో ఉన్న పలు పనులను,ఇతర సీసీ రోడ్డు,భూగర్భ డ్రైనేజీ పనులను త్వరితగతిన ప్రారంభించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ...డివిజన్ పరిధిలోని జరుగుతున్న అభివృద్ధి పనుల ఎక్కడ కూడా నాణ్యతలో రాజీ లేకుండా అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ,సకాలంలో నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అధికారులను ఆదేశించారు.అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు కొరవడితే చర్యలు తీసుకుంటామన్నారు.డివిజన్‌లో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని,వాటి పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తామని వెల్లడించారు.ప్రజలకు కనీస వసతుల కల్పనలో వెనక్కు తగ్గకుండా పని చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్,డివిజన్ అధ్యక్షులు పాండు యాదవ్,నర్సిరెడ్డి,రమేష్ రెడ్డి,కొండలు,తలారి చిన్న నాగేష్,నందు,శంకర్ రెడ్డి,రాజు, అంజి,మొహమ్మద్ షకీల్,జీహెచ్ఎంసీ సిబ్బంది శేఖర్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ ఏసిపి తో మాట్లాడుతున్న డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు వెంకటేష్

## చిరు వ్యాపారులను ఇబ్బందులకు గురి చేయవద్దు:

### మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్

రాజేంద్రనగర్,జూన్19(ప్రభాత ఉదయం) రోడ్లపై చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వారి ని ఇబ్బందులకు గురిచేయడం సరి అయింది కాదని మైలార్ దేవుపల్లి డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్ అన్నారు. గురువారం డివిజన్ పరిధిలో రోడ్ల పై నిర్మాణాలను టౌన్ ప్లానింగ్ అధికారులు తొలగించడానికి బిఆర్ఎస్ నాయకులు అడ్డుకున్నారు. ప్రజల కష్టాలను అర్థం చేసుకొని వారికి అండగా నిలబడకుండా పేదల జీవనోపాధిని దెబ్బ తీయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.విద్యార్థులు,నిరుపేదలు అప్పు చేసి ఏ పని లేక చిన్న వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్న తరుణంలో మున్సిపల్ అధికారులు తోడేళ్లలాగా జెసిబిలు,పోలీసుల బందోబస్తుతో కూల్చివేయడం ఏంటని ప్రశ్నించారు.మహిపిల్ హెూటల్,ఇండియన్ బేకరీ,చోటే బాయ్ బోడే బాయ్,ఇలాంటి స్థానిక ప్రజా ప్రతినిధుల కమర్షియల్ బిల్డింగ్లు కాబట్టి వాటి జోలికి వెళ్లకుండా నిరుపేదల వ్యాపారాలపై మున్సిపల్ అధికారుల దౌర్జన్యం ఏంటని బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నించారు.మెహఫిల్ హెూటల్,ఇండియన్ బేకరీ,దుర్గానగర్ చౌరస్తా,గణేష్ నగర్ చౌరస్తా,యూటర్న్ వద్ద,స్థానిక ప్రజా ప్రతినిధుల ఇండ్ల ముందు ప్రతిరోజు రోడ్డుకు అడ్డదిడ్డంగా వాహనాలు ఆపినప్పుడు అధికారులకు,ట్రాఫిక్ సిబ్బందికి కనిపించడం లేదా స్థానిక నాయకులు కొంతమంది కక్కుర్తి పడి సాయిబాబానగర్ నుంచి శివరాంపల్లి రైల్వే స్టేషన్ వరకు రెండు దిక్కుల రోడ్డును ఆక్రమించి ప్రజలకు,వాహనదారులకు ఇబ్బందికరంగా దర్జాగా వ్యాపారాలు చేసుకుంటున్నారన్నారు.ప్రజలు మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా కానీ పట్టించుకున్న దాఖలాలు లేవని,అదే రహదారిలో ప్రతిరోజు ఉదయాన్నే రోడ్డుకు అడ్డంగా భారీ వాహనాలు నిలిపి నడుచుకుంటూ బడికి వెళ్లే స్కూల్ పిల్లలకు,స్కూల్ బస్సులకు,స్కూల్ వ్యాన్లకు చాలా ఇబ్బందికరంగా మారిందని గుర్తు చేశారు.ఇవన్నీ అధికారులకు తెలిసినా చూసి చూడనట్లుగా వదిలేశారాని అని ప్రశ్నించారు.ఇప్పటికైనా స్థానిక నాయకులు,మున్సిపల్ అధికారులు కల్పించుకొని ఆ రహదారిని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ యూత్ అధ్యక్షులు అక్కం రాఘవేందర్ యాదవ్, మైసిరెడ్డి,లక్ష్మి రాజ్,చికెన్ రాజు,శ్రీకాంత్,బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



సెలక్షన్ గ్రేడ్ మునిసిపల్ కమిషనర్ గా ఉద్యోగ విరమణ పొందిన రాజేంద్రనగర్ నివాసి డి.బాలయ్య ను సన్మానిస్తున్న రాజేంద్రనగర్ సర్కిల్ ఎంటమాలజీ, ఫాగింగ్ స్ప్రే సిబ్బంది . చిత్రంలో గోపాల్ గౌడ్ ను చూడవచ్చు

బుద్వేల్, ప్రభాత ఉదయం.

## మొక్కలు నాటాలి... పర్యావరణాన్ని పరిరక్షించాలి

### రంగారెడ్డి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్

రాజేంద్రనగర్,జూన్19(ప్రభాత ఉదయం) భారతీయ జనతా పార్టీ తల్లి వందనం కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని పని చేయడం జరుగుతుందని రంగారెడ్డి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ అన్నారు.రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో తల్లి వందనం కార్యక్రమంలో భాగంగా రాజేంద్రనగర్ ప్రభుత్వ స్కూల్ లో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తల్లి వందనం కార్యక్రమంతో మొక్కల పెంపకాన్ని విస్తృతం చేయాలన్నారు.మొక్కల పెంపకంతో పర్యావరణ సంరక్షణ సాధ్యమవుతుందన్నారు.అనంతరం రాజేంద్రనగర్ డివిజన్ సమావేశంలో పలు కార్యక్రమాలపై చర్చించారు.ప్రధానంగా రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు 20 జూన్ యోగాడే సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి పిలుపు మేరకు ఎల్బీ స్టేడియంలో యోగా కార్యక్రమం జరుగుతుందని,జూన్ 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాజేంద్రనగర్ డివిజన్ తరపున అగ్రికల్చర్ యూనివర్సిటీ యోగ కార్యక్రమం ఉ ంటుందన్నారు.జూన్ 23న డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ కార్యక్రమం భాగంగా రాజేంద్రనగర్ డివిజన్ 60 వ బూతులో భాగంగా ప్రతి బూతులో 100 చెట్లు నాటే కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బొక్క బాల్ రెడ్డి,సత్యనారాయణ ముదిరాజ్, బిజెపి మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి మేకల వనితారెడ్డి,హరి కిషన్ జి,సోల్కర్ రెడ్డి,బాబు రావు,వాసు,రవీంద్ర,కోరని క్రాంతి,శ్రీకాంత్ రెడ్డి,బండారి బాలకృష్ణ,మల్లేష్ చారి,వెంకటేష్,శ్రీనివాస్ రెడ్డి,టి.మల్లేష్,రమణ,తిరుమలేష్,పద్మావతి,వేణు గోపాల్,స్వప్న రెడ్డి,కవిత,తుంగ ఇంద్ర రెడ్డి,సరితరెడ్డి,శశి,రాజశేఖర్రెడ్డి,పవన్,పి.వంశీ,యాదగిరి,పవన్ రాజ్,లక్ష్మి నారాయణ, పెంటయ్య,కిరణ్,జంగయ్య,గ్నేశ్వర్,వెంకటేష్ ఇతర నాయకులు పాల్గొన్నారు.





తల్లివందనం కార్యక్రమంలో మొక్కలు నాటుతున్న బిజెపి నాయకులు

## అతివకి అండగా... మహిళలకి ఆర్థిక వనరుగా మారుతున్న

# ఇందిరా మహిళా శక్తి పథకం

### బచ్చన్నపేట ఎంపీడీఓ కార్యాలయం లో వనిత టీ స్టాల్ ని ప్రారంభించిన కలెక్టర్

### మహిళల ఆర్థిక స్వావలంబనే లక్ష్యం : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్





జనగామ, జూన్ 19 (ప్రభాత ఉదయం): రాష్ట్రంలోని కోటి మంది మహిళా మణులను కోటీశ్వరులగా తీర్చిదిద్దాలనే మహోన్నత లక్ష్యంతో ఇందిరా మహిళాశక్తి పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని...అందుకనుగుణంగా మహిళా సంఘా సభ్యులతో జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో వివిధ యూనిట్ లను ప్రారంభించడం జరుగుతుందని కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. బచ్చన్నపేట మండలంలోని ఎంపీడీవో, తహసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మండలంలోని పోచన్నపేట గ్రామానికి చెందిన రేణుక అనే ఎస్ ఎచ్ జి సభ్యురాలు రచన మహిళా సమైక్య ద్వారా రెండు లక్షల ఋణం పొంది వనిత టీ స్టాల్ ని ఏర్పాటు చేసుకున్నారు. దీనిని గురువారం అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ముందుకు వెళ్తున్నామని. జిల్లాలోని ఆయా గ్రామాల్లో అర్హులైన మహిళలకు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా బ్యాంక్‌ల నుంచి రుణాలు అందేలా చేసి. ఒక ప్రణాళికతో, మార్కెట్ డిమాండ్‌ను అనుసరించి సభ్యులు ఈ పథకాన్ని వినియోగించుకునేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. ప్రతీ మహిళ ఆర్థికంగా బలపడాలని... కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తూ... స్వయం సమృద్ధి సాధించాలని కలెక్టర్ పేర్కొన్నారు. డిమాండ్ కి తగ్గట్టు గా బిజినెస్ ని పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు.అనంతరం వనిత టీ స్టాల్ లో అందరికి కలెక్టర్ టీ ఆర్డర్ చేసి.. అట్టి బిల్ మొత్తాన్ని యజమాని రేణుక కి అందించారు. ఈ కార్యక్రమం లో డి ఆర్డీ ఓ వసంత, మండల స్పెషల్ అధికారి రామారావు నాయక్, ఎంపీడీఓ మల్లికార్జున్, డి టి ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు



## వ్యాపారంగా మారిన చదువులు

### ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కొరత

### అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఏ నర్మద

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 19 (ప్రభాత ఉదయం)విద్యార్థులకు జ్ఞానాన్ని పంచాల్సిన విద్యాసంస్థలు ధనార్జ నే ధ్యేయంగా పనిచేస్తున్నాయని జిల్లా కార్యదర్శి ఏ నర్మద ఆరోపించారు. గురువారం గద్వాల జిల్లా కేంద్రంలో సిఐటియు కార్యాలయంలో ఐద్వా సమావేశం జరిగింది.ఈ సమావేశం సందర్భంగా జిల్లా కార్యదర్శి ఏ నర్మద మాట్లాడుతూ... చదువు ఇప్పుడు పెద్ద వ్యాపారంగా మారిపోయింది ప్రతి ఏటా కొత్త కొత్త పేర్లతో ప్రైవేట్ పాఠశాలలు పుట్టుకొస్తున్నాయి.ఇంగ్లీష్ మీడియం చదువులంటూ విచ్చలవిడిగా విపరీతమైన ఫీజుల పెంపుదలతో పేదల నడ్డి విరుస్తున్నారు . అర్హత లేని వారిని నియమించుకొని పాఠాలు బోధిస్తున్నారు. విద్యాహక్కు చట్టం అమలు చేయడం లేదు ప్రతి పాఠశాలలో 25% పేద విద్యార్థులకు ఉచిత విద్య అమలుకు నోచుకోవడం లేదు అరకొర వసతులు ఇరుకైన గదులలో ప్రైవేట్ పాఠశాలలు కొనసాగిస్తున్నప్పటికీ అధికారులు ఎటువంటి పకడ్బందీ చర్యలు తీసుకోవడం లేదు ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కొరత తీవ్రంగా ఉంది శిథిలావస్థకు చేరిన తరగతి గదులు మరుగుదొడ్లు సరిగా లేకపోవడంతో ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తి విఫలమైంది తెలియజేస్తున్నాం. ఉపాధ్యాయుల కొరత పిల్లల సంఖ్య పరిపూర్ణంగా లేరు. కనుక ఉపాధ్యాయుల భర్తీ చేయని పరిస్థితి ఉంటే గతంలో మాదిరి విద్యా వాలంటరీలను తక్షణము అవసరాలకు అనుగుణంగా నియమించాలని కోరుచున్నాము. శాశ్వత పరిష్కారము చేయని పక్షంలో విద్య వాలంటీర్లను నియమించాలని ఈ సమావేశం లో వినోద అమ్ములు శిరీష కైరున్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు మాదక ద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలి

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్


జనగామ, జూన్ 19 (ప్రభాత ఉదయం): విద్యార్థులు మాదక ద్రవ్యాలకు వినియోగానికి దూరంగా ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ అన్నారు. గురువారం జనగామలోని మిషన్ భగీరథ కార్యాలయం వెనుక ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు ఎలా తయారవుతాయి అవి మనుషులపై ఎలా ప్రభావం చూపుతాయి వాటికి యువత ఎలా బానిసలు అవుతారు. మాదక ద్రవ్యాలు అమ్మేవారు చిన్న పిల్లలను ఎలా టార్గెట్ చేస్తున్నారు. వారిని ఏ విధంగా బానిసలను చేస్తున్నారు. అనే విషయాలపై విపులంగా విద్యార్థులకు వివరించడం జరిగినది. అపరిచిత వ్యక్తులతో మాట్లాడరాదు. తెలియని వారినుడి తినే వస్తువులను తీసుకోరాదు. ప్రతి ఒక్కరిని గుడ్డిగా నమ్మవద్దన్నారు. మాదకద్రవ్యాలు చాక్లెట్స్ రూపంలో గానీ, స్టిక్కర్స్ రూపంలో గానీ ఏ రూపంలోనైనా ఉండవచ్చు జాగ్రత్తగా ఉండండి అని అన్నారు. పిల్లలు సెల్ఫోన్లను ఉపయోగించ వద్దన్నారు. ఇంటర్నెట్ వాడకము ఈ వయసులో వాడరాదన్నారు . అపరిచితుల బండ్ల (వాహనాల) పై లిఫ్ట్ ఇస్తాను అంటే వెళ్ళవద్దు అన్నారు. బాలికలు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. చెప్పిన మాటలు విని వారితో వెళ్ళవద్దని, కిడ్నాప్ అయ్యే ప్రమాదం ఉందన్నారు. చివరిగా బాల్య వివాహాల గురించి విపులంగా వివరించారు. అలాంటి సందర్భాలు వస్తే ఉపాధ్యాయు లకు తెలియ జేయండి లేదా మా జిల్లా న్యాయ సేవాధికారి సంస్థకు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ తో పాటు ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం, జనగామ ఎంఈఓ జి.శంకర్ రెడ్డి, స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు, పిఎల్విలు పి.జితేందర్, ఎస్.రవీందర్, ఎం.స్వామి డిఎల్ఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓరుగల్లు భద్రకాళి అమ్మవారికి తొలిసారి బంగారు బోనం సమర్పణ



వరంగల్ జూన్ 19,(ప్రభాత ఉదయం బ్యూరో): వరంగల్ నగరంలో ప్రసిద్ధి చెందిన శ్రీభద్రకాళి అమ్మవారికి తొలిసారిగా బంగారు బోనం సమీపించనున్నట్లు తెలిసింది. హైదరాబాదులోని లాల్ దర్వాజా సింహ వాహిని మహంకాళి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నారు ఈనెల 22న మంత్రి కొండా సురేఖ హాజరై పాల్గొని అమ్మవారికి బోనము ఎత్తనున్నారు ఆదివారం భద్రకాళి ఆలయ ప్రధాన ద్వారం నుంచి భారీ ఊరేగింపు జరగనుంది 200 మంది కళాకారులతో పాటు మహిళలు వందనాలు బోనాలతో తరలిరానట్లు ఆలయ ఈవో తెలిపారు.

## ఎలుగుబంటి సంచారం భయాందోళనలో రైతులు



వరంగల్ జూన్ 19,( ప్రభాత ఉదయం బ్యూరో): వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలో ఎలుగుబంటు సంచారం కనిపించింది. జఫర్గడ్ నుంచి దమ్మన్నపేట వైపు వెళ్లే ప్రధాన రహదారిపై గురువారం ఎలుగుబంటు దాని పిల్లతో కలిసి రోడ్డు దాటుతూ వాహనదారులకు కనిపించింది. ఉదయం ఎలుగుబంటు సంచరించడంతో రైతులు భయాందోళనకు గురవుతున్నారు. ఫారెస్ట్ అధికారులు స్పందించి ఎలుగుబంటిలను బంధించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## భూభారతిలో స్వీకరించిన దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

జనగామ, జూన్ 19 (ప్రభాత ఉదయం): జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్లో భూభారతి జాతీయ కుటుంబ లబ్ధి పథకం (ఎన్ ఎఫ్ బి ఎస్) సన్న బియ్యం బి ఎల్ ఓ లకు శిక్షణ తదితర అంశాలపై గురువారం అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ (రెవెన్యూ)తో కలిసి కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి క్రింద స్వీకరించిన దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రణాళిక బద్ధంగా వెళ్లాలన్నారు. ప్రతి ఒక్క దరఖాస్తును క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని పొరపాట్లు చేయకూడదన్నారు. వాస్తవాలను పరిగణలోనికి తీసుకోవాలని క్షేత్రస్థాయి లో పర్యవేక్షించి పరిశీలించాలన్నారు. సర్వేనెంబర్ మిస్ మ్యాచ్ అయితే నోటీసు ఇవ్వాలని సూచించారు. ప్రతి దరఖాస్తుకు క్షేత్రస్థాయి పర్యవేక్షణ అవసరమని, అలాగే రికార్డ్ లో ఆధారాలు లేనట్లయితే నోటీసు ఇచ్చి సంజాయిషీ ఇస్తూ పరిష్కరించాలన్నారు. సాదాబై నామా, అసైన్డ్ లండ్ లను దశల వారీగా పరిష్కరించాలన్నారు. జిల్లాలో జాతీయ కుటుంబ లబ్ధి పథకానికి దరఖాస్తు చేసుకున్న వాటిని మండలాల వారీగా విభజించి పర్యవేక్షణ చేసి నివేదిక అందించాలన్నారు. సన్న బియ్యం పంపిణీ వేగవంతంగా చేపట్టేందుకు డీలర్లతో సమావేశం ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవాలన్నారు. బి ఎల్ వో లకు శిక్షణ ఇచ్చేందుకుగాను మండల స్థాయిలో అనువైన ప్రదేశాలను గుర్తించాలని కలెక్టర్ సూచించారు అలాగే పెండింగ్లో ఉన్న ఫామ్ 6,7,8 దరఖాస్తుల పరిశీలన ను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జనగామ స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవోలు గోపి రామ్, డి ఎస్ వెంకన్న, డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమంతు నాయక్, జిల్లా సివిల్ సప్లై డిఎం హతిరామ్, తాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.




## రాహుల్ గాంధీని ప్రధాని చేయడం లక్ష్యంగా యువజన కాంగ్రెస్ నాయకులు పనిచేయాలి

### జిల్లా యూత్ కాంగ్రెస్అధ్యక్షులు కొరివి పరమేష్

### ఘనంగా రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలను నిర్వహించిన యూత్ కాంగ్రెస్ నాయకులు

వరంగల్ జూన్ 19 ( ప్రభాత ఉదయం బ్యూరో): భారత భవిష్యత్తు ప్రధాని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ గాంధీ జన్మదిన సందర్భంగా వరంగల్ ఎంజీఎం లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి రక్తదానం చేసి, ప్రభుత్వ స్కూల్లో పుస్తకాలు, పెన్సిల్, పెన్నులను వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్ పటేల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ని ప్రధాని చేయడమే లక్ష్యంగా ప్రతి యువజన కాంగ్రెస్ నాయకులు పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణపై అధికారులతో కలెక్టర్ సమీక్ష

వరంగల్ జూన్ 19,(ప్రభాత ఉదయం బ్యూరో): అంతర్జాతీయ యోగా దినోత్సవ నిర్వహణపై అధికారులతో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సతీష్ శారదా దేవి సమీక్ష సమావేశం నిర్వహించారు .ఈ నెల 21న జరిగే యోగా దినోత్సవ నిర్వహణపై అధికారులకు కలెక్టర్ సూచనలు చేశారు. అలాగే బాల కార్మిక వ్యవస్థ నిర్మూలపై కలెక్టరేట్లోజరిగిన టాస్కోఫర్స్ కమిటీ సమావేశానికి కలెక్టర్ హాజరయ్యారు.



## మొక్కలు నాటి సంరక్షించాలి: హెడ్మాస్టర్ రేవతి

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 19 (ప్రభాత ఉదయం)ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ధరూర్ ఎంఈఓ రవీంద్రబాబు ప్రధానోపాధ్యాయురాలు రేవతి అన్నారు. ధరూర్ మండలం జాంపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో స్కూల్ గార్డెన్ ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా పూలమొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటడం మూలంగా వర్షం కురవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు తోడ్పతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్, విద్యార్థులు, గ్రామ యువత పాల్గొన్నారు.



## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

### విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన బండి రమేష్

కూకట్‌పల్లి, జూన్ 19 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మల్కాజ్గిరి యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జిట్టా సునీల్ కుమార్ యాదవ్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు రాహుల్ సింగ్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పిసిసి ఉపాధ్యక్షుడు, బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ఆయన చేతుల మీదుగా పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, తూము వేణు, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షుడు కృష్ణ రాజ్ పుత్, చున్ను పాషా, గోవింద్ గౌడ్, రమణ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



కంపెనీ నిర్మాణ స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్, కంపెనీ ప్రతినిధులు


## దేవరకద్ర నియోజకవర్గానికి ప్రతిష్టాత్మకమైన బ్రహ్మోస్ మిస్సైల్ తయారీ యూనిట్..!

దేవరకద్ర, జూన్ 19(ప్రభాత ఉదయం)ప్రతిష్టాత్మకమైన బ్రహ్మోస్ మిస్సైల్ తయారీ యూనిట్ , అనుబంధ సంస్థల ఏర్పాటుకు సంబంధించి గురువారం దేవరకద్ర మండలంలోని చౌదర్ పల్లి - బస్వాయి పల్లి గ్రామ శివారులలోని ప్రభుత్వ భూమిని అధికారులు, డి ఆర్ డిఎల్ శాస్త్రవేత్తలతో కలిసి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా దేవరకద్రకు విచ్చేసిన జనరల్ ఆఫ్ బ్రహ్మోస్ డైరెక్టర్ డాక్టర్ జైతీర్థ్ జోషి , డిఆర్డిఎల్ డైరెక్టర్ డాక్టర్ జి ఏశ్రీనివాస్ మూర్తి కి, బ్రహ్మోస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్. సాంబశివ ప్రసాద్ కి స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ఘన ఎమ్మెల్యే జియంఆర్ స్వాగతం పలికారు.

# బీసీ వాదానికి మద్దతివ్వకుంటే పుట్టగతులుండవ్

## బీసీ రిజర్వేషన్లు పెంచిన తరువాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

### బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్



కొత్తకోట, జూన్ 19(ప్రభాత ఉదయం) దేశంలో నడుస్తున్న బీసీ వాదానికి రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వకుంటే భవిష్యత్తులో పుట్టగతులు ఉండవని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం వనపర్తి జిల్లా కొత్తకోట మండల కేంద్రంలో బీసీ కులాల ఐక్యవేదిక కన్వీనర్ రాములు యాదవ్ ఆధ్వర్యంలో విద్య, ఉద్యోగ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు రాచాల యుగంధర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై దీక్షను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గతంలో బీసీ నినాదం వచ్చినప్పుడల్లా అగ్రవర్ణ నాయకులు కుట్రలు పన్ని అణచివేయడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు బీసీ ఉద్యమాన్ని అడ్డుకోవాలని ప్రయత్నిస్తే అధికారం లేకుండా చేసే రోజులు వచ్చాయన్నారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇవ్వడంతోనే బీసీలు మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కట్టబెట్టారని గుర్తు చేశారు. ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపామని ఊరుకుంటే సరిపోదని, బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందేవరకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని ఒకపక్క మంత్రులు చెప్తుండగా మరోపక్క రిజర్వేషన్లు లేకుండా ఎన్నికలు వస్తే మళ్లీ అధికారం అగ్ర కులాలదేనని బీసీలు భయాందోళన చెందుతున్నారన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం 42% రిజర్వేషన్లు అమలు చేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఓసీ హిందువులకు పది శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కల్పించినట్లుగానే బీసీ హిందువులకు రిజర్వేషన్ ఎందుకు కల్పిస్తలేరని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సమగ్ర కులగణనకు ముందుకు వచ్చినట్లుగానే రిజర్వేషన్ బిల్లును ఆమోదించడానికి చర్యలు తీసుకోవాలని లేకుంటే ఉద్యమాలు చేయడానికి వెనుకాడేది లేదని స్పష్టం చేశారు. వివిధ రాజకీయ పార్టీల్లో ఉన్న బీసీ నాయకులారా మనకు వేదిక సిద్ధంగా ఉంది, మీరంతా కలిసి రావాలని కోరారు . ఈకార్యక్రమంలో బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ సాగర్, బీసీ పొలిటికల్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, కొత్తకోట మండల అధ్యక్షులు అంజన్న యాదవ్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు ధర్మేంద్ర సాగర్, ప్రధాన కార్యదర్శి అస్కని రమేష్, నాయకులు శ్యాంసుందర్ గౌడ్, బుచ్చన్న సాగర్, ఎస్పీ అనిల్ కుమార్, ప్రసాద్, వెంకటన్న గౌడ్, బాలకొండయ్య, సంధ్య శ్రీను, తిరుపతయ్య గౌడ్, రాములు, మేస్త్రి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



ఆసియా, పసిఫిక్ దేశాల అభివృద్ధికి తోడ్పాటు నందిచే పుస్తక మాడ్యూలు ను ఆవిష్కరిస్తున్న డాక్టర్ పి చంద్రశేఖర

## ఆసియా, పసిఫిక్ దేశాల అభివృద్ధికి తోడ్పాటునందించే పుస్తకావిష్కరణ

బుద్వేల్, జూన్ 196 (ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ లోని జాతీయ గ్రామీణాభివృద్ధి పంచాయ తీరాజ్ సంస్థ (ఎన్ ఐ ఆర్ డీ పీ ఆర్) లో గురువారం అసియా, పసిఫిక్ ప్రాంతం యొక్క సమగ్ర గ్రామీణాభివృద్ధి మోడల్స్ అనే ప్రతిష్టాత్మకమైన పుస్తకాన్ని ఆసియా, పసిఫిక్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సెంటర్ (సిర్డాప్) డీజీ డాక్టర్ పి. చంద్రశేఖర గురువారం ఆవిష్కరిం చారు. రాజేంద్రనగర్ లోని ఎన్ఐఆర్డీపీఆర్ లో అసియా, పసిఫిక్ ప్రాంతాల దేశాలైన . ఇండోనేషియా, శ్రీలంక, మలేషియా, వియాత్నం, లావో పీడీఅర్, మయన్మార్, థాయ్ లాండ్, ఫిజి, ఫిలిప్పీన్స్, బంగ్లాదేశ్ భారత్ కు చెందిన గ్రామీణాభివృద్ధి నిపుణుల శిక్షణ కార్యక్రమం జరుగుతుం ది. ఈ శిక్షణ కార్యక్రమంలో ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు.

## బీదర్ నుంచి నగరానికి గంజాయిని తీసుకువస్తున్న నలుగురు యువకుల అరెస్ట్

బుద్వేల్, జూన్ 19(ప్రభాత ఉదయం): బీదర్ నుంచి ఎండు గంజాయి ని నగరానికి తీసుకువస్తున్న నలుగురు యువకులను రాజేంద్రనగర్ పోలీసులు గురువారం వలవన్ని పట్టుకున్నారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి... బుద్వేల్ కు చెందిన డి.జగదీశ్ (22), చిం తల్మెట్ కు చెందిన ఎం.రాంకుమార్ (23), బుద్వేల్ కు చెందిన బి.మనోజ్ (19), బి.నాగేందర్ (21) లు కలసి కారులో బీదర్ వెళ్లి బీదర్ కు చెందిన మహేశ్ అనే వ్యక్తి వద్ద ఐదు కిలోల ఎం డు గంజాయిని తీసుకుని వస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు రాజేంద్రనగర్ పోలీసులు గురువారం వాహనాలను తనిఖీ చేస్తుండగా గంజాయి కలిగి ఉన్న కారును ఆపి తనిఖీ చేశారు. ఈ తనిఖీలో ఐదు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కారును సీజ్ చేశారు. నలుగురు యువకులను రిమాండ్ కు తరలించిన రాజేంద్రనగర్ పోలీసులు గంజాయి సరఫరా చేసిన బీదర్ కు చెందిన మహేశ్ కోసం గాలిస్తున్నారు.


రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకల సందర్భంగా కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

## ఘనంగా రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు

### దేశం కోసం రాహుల్ గాంధీ కుటుంబం ఎంతో కృషి చేశారు : కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

జనగామ, జూన్ 19 (ప్రభాత ఉదయం): జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, జనగామ నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశానుసారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించి,కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణ త్యాగం చేసి, దేశంలో అనేక సంస్కరణలు చేసి దేశం ఈరోజు ఒక గొప్ప స్థాయి లో ఉంది అంటే ఆది కేవలం గాంధీ కుటుంబం అని చెప్పక తప్పదన్నారు. అలాంటి కుటుంబ నేపథ్యంలో జన్మించిన రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. రాహుల్ గాంధీ అంటే ఎన్.ఎస్.యు.ఐ, యువజన కాంగ్రెస్ నాయకులకు ఒక మార్గదర్శకులు ,దేశం కోసం భారత్ జోడో యాత్ర మొదట కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసి దేశంలో ఉన్న బడుగు, బలహీన వర్గాలు ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నారో చూసి వారికి ఎన్ని సమస్యలు ఉన్నాయో తెలుసుకొని దేశంలో కుల గణన ,జన గణన చేసి దేశంలో అందరికీ సామాజిక న్యాయం ,ఆర్థిక, విద్య అందరికీ అందే విధంగా కృషిచేసి దేశాన్ని అభివృద్ధి పదంలో ముందుకు తీసుకెళ్లే విధంగా ప్రతి ఒక్కరి గోడు ప్రత్యక్షంగా తెలుసుకున్న మహానేత రాహుల్ గాంధీ అని అన్నారు. భావితరాలకు కాబోయే భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ నాయకత్వంలో భవిష్యత్తులో దేశంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి రాహుల్ గాంధీ ని ప్రధాని చేయడమే ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుల ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుగు బాల్ రాజు గౌడ్, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు బడికే ఇందిరా కృష్ణస్వామి మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి,పాక్స్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి,మాజీ కౌన్సిలర్లు మేడ శ్రీనివాస్ , గాదెపాక రాం చందర్,ఏఎంసీ డైరెక్టర్లు నామాల శ్రీనివాస్ బస్సీ నాయక్, బోట్ల నర్సింగరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేకల సమ్మయ్య, బక్క శ్రీనివాస్, అజారుద్దీన్, పాముకుంట్ల మధు,మహిళా కాంగ్రెస్ నాయకురాలు వంగాల కళ్యాణి,మున్నీ బేగం , జనగామ మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రకాష్ యాదవ్,అండాలు, భాగ్య ,మున్సిపల్ వివిధ వార్డు అధ్యక్షులు కందడి సంజీవరెడ్డి, మచ్చ ప్రవీణ్, మల్లారెడ్డి ,మల్లోజు గిరి, కమలుద్దీన్ ,సిద్దులు ,భూష పర్వతాలు ,సోమయ్య ,మధు, హర్షద్ ,మండల,పట్టణ కాంగ్రెస్ నాయకులు తుపాకుల రాములు, బృంగి భాస్కర్,సాదం మధు , ఇస్మాయిల్,కె రవి ,ముక్కెర యాదగిరి ,ఎండి రహీం, మోర్తాల ప్రభాకర్, బాల్దె సుధాకర్,సలీం ,పిడుగు రమేష్, రఘు,బిర్రు సత్యనారాయణ ,అరవింద్, రాజు, శీను,రాజేష్, నర్సింహులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకులు,వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కాంగ్రెస్ రాజేంద్రనగర్ సర్కిల్ అధ్యక్షురాలిగా పలుగు చెరువు మౌనిక

బుద్వేల్, జూన్ 19 (ప్రభాత ఉదయం): మహిళా కాంగ్రెస్ రాజేంద్రనగర్ సర్కిల్ అధ్యక్షురాలుగా ఉప్పర్ పల్లి కి చెందిన పలుగుచెరువు మౌనిక నియమితులైనారు. ఈ మేరకు గురువారం ఆమెకు మహిళా కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు పామెన జ్యోతి నియామక పత్రాన్ని అందజేశారు. తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఆధ్యక్షురాలు మొగిలి సునీత రావు ఆదేశాల మేరకు పలుగుచెరువు మౌనిక ను రాజేంద్రనగర్ సర్కిల్ మహిళా కాంగ్రెస్ ఆధ్యక్షురాలుగా నియమించినట్లు పామెన జ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా మౌనిక మాట్లాడుతూ, రాజేంద్రనగర్ సర్కిల్ లో మహిళా కాంగ్రెస్ ను బలోపేతం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సం క్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లడానికి కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకముంచి మహిళా కాంగ్రెస్ రాజేంద్రనగర్ సర్కిల్ అధ్యక్షురాలుగా బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి , మహిళా కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు పామెన జ్యోతి కి కృతజ్ఞతలు తెలియజేశారు.


మౌనిక కు నియామక పత్రాన్ని అందచేస్తున్న మహిళా కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు పామెన జ్యోతి



## ప్రభుత్వ స్థలాలను కబ్జాలకు గురికాకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలి

### సమస్యలపై విస్తృతంగా పర్యటించిన బండి రమేష్

కూకట్‌పల్లి, జూన్ 19 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రభుత్వ స్థలాలను కబ్జాలకు గురికాకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. గురువారం నియోజకవర్గం లోని సమస్యల పరిష్కారార్థం బండి రమేష్ విస్తృతంగా పర్యటించారు. బాలానగర్ డివిజన్, రాజీవ్ గాంధీ నగర్, ఎన్టీఆర్ నగర్లో స్థానిక నాయకులతో కలిసి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఇక్కడ కొత్తగా నిర్మించిన ఈద్గాలో సౌకర్యాలను పరిశీలించారు. స్థానిక ముస్లింల వినతి మేరకు ఇక్కడ ఈద్గాలో బోరు తవ్వించడం గదులకు నవీకరణ చేయడం జరిగింది. స్థానిక బస్తీల్లో రహదారులు, కమ్యూనిటీ హాల్ లేకపోవడంతో తాము ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు రమేష్ దృష్టికితీసుకురాగా అప్పటికప్పుడే సంబంధిత అధికారులతో మాట్లాడి ఆ రహదారులకు ఎస్టిమేషన్ వేయడం జరిగింది. పనులు త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. అదేవిధంగా స్థానికంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను కబ్జాకు గురికాకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని రమేష్ ఎమ్మార్వో, డిప్యూటీ కమిషనర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, వైస్ చైర్మన్ ప్రకాష్, పులి శ్రీకాంత్ పటేల్, పులి శివకుమార్ గౌడ్, బాల నరసింహ, పప్పు హుస్సే న్, శ్రీనివాస్, మహేందర్, సుధాకర్ రెడ్డి, హర్షత్ సోను, జమ్మూ, నరేష్, ఆర్ సురేందర్, సలీం, శంకర్ గౌడ్, అనిల్, వహాజ్, నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## జేయన్టీయుహెచ్ యూనివర్సిటీలో ఘనంగా రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు

### రాహుల్ గాంధీ దేశానికి చేస్తున్న సేవలు మరువలేనివి

### పిసిసి వైస్ ప్రెసిడెంట్, కూకట్పల్లి ఇంచార్జీ బండి రమేష్

కూకట్‌పల్లి, జూన్ 19 (ప్రభాత ఉదయం) రాహుల్ గాంధీ మన దేశానికి చేస్తున్న సేవలు మరువలేనని పిసిసి వైస్ ప్రెసిడెంట్, కూకట్పల్లి ఇంచార్జీ బండి రమేష్ అన్నారు. గురువారం ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో జేయన్టీయు హెచ్ యూనివర్సిటీలో రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని యూనివర్సిటీలోని నెహ్రూ విగ్రహం వద్ద ఎన్ ఎస్ యు ఐ విద్యార్థులు భారిగా హాజరై కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పిసిసి వైస్ ప్రెసిడెంట్, కూకట్ పల్లి ఇంచార్జీ బండి రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, జేఏసీ చైర్మన్ డాక్టర్ బొట్ల బిక్షపతి హాజరయ్యారు. యన్.యస్.యు.ఐ సీనియర్ నాయకులు సన్నీ ఇమ్మాయేల్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ దేశానికి ప్రతి క్షణం ప్రజా సమస్యలపై పోరాడుతున్న తీరును గుర్తు చేశారు. భవిష్యత్తులో రాజకీయ నాయకులుగా ప్రధాన మంత్రిగా అతని సేవలు దేశానికి మరింత అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ విద్యార్థులు రాంచరణ్, ఆదర్శ్, సలీమ్, అభిషేక్, నవీణ్ నాయక్, రాహుల్ నాయక్, లక్ష్మణ్, విష్ణు, ప్రకాష్, చక్రీ, భార్గవ్, వేణు, చేతన్, పవణ్ యూనివర్సిటీ విద్యార్థులు బారి ఎత్తున హాజరయ్యారు.



## సామాన్యుల ఆకాంక్షలకు గొంతుకగా..యువతకు స్ఫూర్తిగా.. భవిష్యత్తు భారతానికి నాయకుడు రాహుల్ గాంధీ

### సమానత్వం, సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడే యోధుడు భావిభారత ఆశాజ్యోతి రాహుల్ గాంధీ

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

కూకట్‌పల్లి, జూన్ 19 (ప్రభాత ఉదయం) సమానత్వం, సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడే యోధుడు భావిభారత ఆశాజ్యోతి రాహుల్ గాంధీ అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. గురువారం బాలాజీనగర్ డివిజన్ వివేక్ నగర్ లోని ప్రాథమిక పాఠశాలలో డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్ సభలో ప్రతిపక్ష నేత భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం హాజరై కేక్ కట్ చేసి, విదార్థులకు పుస్తకాలు, స్టేషనరీ వస్తువులు అందచేశారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ నిగర్వం, దేశ సేవ పట్ల నిబద్ధత, సామాజిక న్యాయం కోసం మీ నిరంతర కృషి మాకందరికీ ఆదర్శం. ఆయురారోగ్యాలతో, సంతోషంతో, మరెన్నో ఉన్నత లక్ష్యాలను సాధిస్తూ దేశ సేవలో నిరంతరం ముందుకు సాగాలని మనసారా కోరుకుంటున్నాను అని అన్నారు. రాహుల్ గాంధీ దేశానికి విశ్వసనీయత కలిగిన, ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసే నిజమైన ప్రజానాయకులు. ప్రజాస్వామ్యం సవాళ్లను ఎదుర్కొంటున్న సమయాల్లో, మీ ధైర్యం, స్పష్టత మెరుగైన, మరింత సమగ్రమైన భారతదేశం కోసం ఆశను అందిస్తాయి. సత్యం న్యాయం కోసం మీ పోరాటంలో ఈ సంవత్సరం మీకు బలం, ఆరోగ్యం, నిరంతర సంకల్పాన్ని తీసుకురావాలి. రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశంలో సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్యం బలపడుతున్నాయి. రాహుల్ గాంధీ జన్మదినాన్ని మనం ఈ రోజు ఒక్క వేడుకగా కాదు, భావితరాలకు ఆశాజ్యోతి చూపించే ఉద్యమంగా జరుపుకుంటున్నాం. ఈ పుణ్యదినాన్ని పురస్కరించుకొని ప్రతి కార్యకర్తలో ఆత్మవిశ్వాసం, సేవాభావం పెరగాలి. రాహుల్ గాంధీ ఆశయాలు సాకారం కావాలని మనమంతా కలసి కృషి చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేరి సతీష్ రెడ్డి, సాధు ప్రతాప్ రెడ్డి, సంజీవ్, దేశాల్, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, డైరెక్టర్లు ఫణికుమార్, అరుణ్ గౌడ్, సుధాకర్ రెడ్డి, కొండల్ రెడ్డి, భాస్కర్ సప్పిడి, యూత్ కాంగ్రెస్ నాయకులు జహింగిర్, కూకట్ పల్లి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి. సలీం, మైనారిటీ సీనియర్ నాయకులు ముగ్ధుమ్, మైఖేల్, బాలయ్య, డివిజన్ మహిళా అధ్యక్షురాళ్లు మారుతీ, సీనియర్ మహిళా నాయకురాళ్లు రేష్మా, స్వరూప గౌడ్, బండి సుధ, శ్రీకాంత్, సుల్తాన్, అక్బర్, శ్రవణ్, జిబిన్, అంజి, శ్రీకాంత్, శివ గౌడ్, ఇంద్రనాథ్, పాఠశాల అధ్యాపకులు సృజన, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గట్టు మండలానికి 780 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు ఉత్తర్వుల పంపిణీ

### జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్



ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రం లబ్ధిదారులకు అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 19(ప్రభాత ఉదయం) ఇందిరమ్మ ఇండ్లకు ఎంపికై, మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు.గురువారం గట్టు మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇండ్ల పత్రాల పంపిణీ కార్యక్రమాని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తో పాటు గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి పాల్గొని, లబ్ధిదారులకు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పేదవారి సొంతింటి కలను నిజం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందుకే ప్రతి అర్హులైన లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పైలెట్ ప్రాజెక్టుగా గట్టు మండలంలోని ఆరగిద్ద గ్రామాన్ని ఎంచుకొని గతంలోనే ఎక్కువ ఇళ్లు మంజూరు చేయగా,ఈసారి గద్వాల్ నియోజకవర్గానికి మొత్తం 3500 ఇళ్లలో గట్టు మండలానికే అత్యధికంగా 780 ఇళ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఇల్లు మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు 45 రోజుల్లో పనులు ప్రారంభించి, ఏడాది లోపు నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణానికి అవసరమైన రూ.5 లక్షలు ప్రభుత్వం విడతలవారీగా విడుదల చేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు ఎంపికై, మంజూరు పత్రాలు తీసుకున్న లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు గుడిసెలో కాకుండా గౌరవంగా స్వంత ఇళ్లలో జీవించాలనే ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. మొదటి విడత పూర్తయిన తరువాత అర్హులైన మిగిలిన వారికి రెండో విడతలో ఇళ్లు మంజూరు చేస్తామని తెలియజేశారు. అంతేకాక, రైతుల సంక్షేమం పట్ల ప్రభుత్వ ఆలోచనల్ని వివరిస్తూ, 'రైతు భరోసా' కింద నాలుగు ఎకరాలపైనా ఇప్పటివరకు 140 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలకు నేరుగా జమ చేయడం జరిగిందన్నారు. గట్టు మండలంలో విద్యా రంగంలో జరిగిన మార్పు ప్రశంసనీయమని, గతంలో అక్షరాస్యత లోపించిన ఈ ప్రాంతం ఇప్పుడు మెడికల్, ఇంజనీరింగ్ తదితర రంగాల్లో విద్యార్థుల విజయాలతో ముందంజ వేస్తోందని కలెక్టర్ తెలిపారు. పదవ తరగతిలో వంద శాతం ఫలితాలు సాధించిన పాఠశాలలు ఉన్నాయన్న విషయాన్ని కొనియాడారు. తల్లిదండ్రులు తమ పిల్లల విద్యపై శ్రద్ధ చూపాలని సూచించారు.గట్టు మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి కొనసాగిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ,గట్టు మండల అభివృద్ధి కోసం నిరంతరం ప్రత్యేక కృషి చేస్తున్నామని,ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం గద్వాల్ నియోజకవర్గానికి మంజూరు చేసిన 3500 ఇందిరమ్మ ఇళ్లలో 780 ఇళ్లు గట్టు మండలానికే కేటాయించడం గర్వకారణమని పేర్కొన్నారు.ప్రతి పేదవారి సొంతింటి కలను ఇందిరమ్మ ప్రభుత్వం నెరవేరుస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ, గద్వాల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నల్ల హనుమంతు, ఎంపీడీఓ చెన్నయ్య, స్థానిక ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు విక్రయిస్తున్న ప్రైవేటు స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 19(ప్రభాత ఉదయం) విద్యాహక్కు చట్టాన్ని తుంగలో తొక్కేలా జిల్లా కేంద్రంలో పలు ప్రైవేట్ స్కూల్స్ నిలిచాయని, విచ్చలవిడిగా పుస్తకాల వ్యాపారం చేపడుతున్నాయని పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు హాలింపాష, యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి వామన్ పల్లి రంగస్వామి, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుభాన్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కాకతీయ స్కూల్, సరస్వతి స్కూళ్లలో యాజమాన్యం పుస్తకాల విక్రయాలు చేపడుతుండడంతో విద్యార్థి సంఘాల నాయకులు అడ్డుకున్నారు. వెంటనే జిల్లా ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్ కు సమాచారం అందించగా ఆయా పాఠశాలలో ఎంఈఓ తనిఖీలు నిర్వహించారు. . ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యాలు విద్యారంగాన్ని వ్యాపారంగంగా మార్చాయని, ఇది దుర్మార్గమని మండిపడ్డారు. నాణ్యమైన విద్య పేరుతో యాజమాన్యాలు వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్నాయని, తల్లిదండ్రుల రక్తాన్ని జెలగల్లా పట్టిపీడిస్తున్నారని ఆరోపించారు. ప్రైవేటు స్కూళ్లలో విద్యాసంస్థల ఫీజుల దందా వెనుక విద్యాశాఖ అధికారుల ప్రమేయం ఉన్నట్టు స్పష్టంగా అర్థమవుతుందని, వెంటనే కలెక్టర్ స్పందించి వీరిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు పాఠశాలల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగస పుస్తకాలు విక్రయిస్తున్నారని, ఎంఆర్పీ రేటు లేకుండా పుస్తకాలు విక్రయిస్తు అధిక వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రైవేటు పాఠశాలల్లో పుస్తకాలు విక్రయించరాదని కానీ ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యం మాత్రం విద్యార్థులను తల్లిదండ్రులను ఒత్తిడి తీసుకొస్తు ఇక్కడే పుస్తకాలు టై, బెల్ట్, షూ కొనుగోలు చేయాలని హుకుం జారీ చేయడం దారుణమన్నారు. అలాగే విద్యా హక్కు చట్టానికి వ్యతిరేకంగా పుస్తకాలు, యూనిఫారలు అమ్మకాలు చేపడుతున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై గద్వాల్ ఎంఈఓ దృష్టికి తీసుకెళ్లగా పాఠశాలలో పుస్తకాలను అమ్మకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



దుస్తులు పంపిణీ చేస్తున్న ఎంఈఓ వెంకటేశ్వరరావు

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

### ఎంఈఓ వెంకటేశ్వర రావు

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 19(ప్రభాత ఉదయం)ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని కేటిదొడ్డి ఎంఈఓ ఎంఈఓ వెంకటేశ్వర రావు అన్నారు. గురువారం కేటిదొడ్డి మండల పరిధిలోని పాతపాలెం, నందిన్నె, కేటిదొడ్డి ప్రభుత్వ పాఠశాలను ఆయన సందర్శించారు. తరగతి గదులను, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి సంబంధించిన కొత్త అడ్మిషన్ వివరాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాతపాలెంలో స్కూల్ యూనిఫామ్ లను పరిశీలించి సకాలంలో విద్యార్థులకు యూనిఫామ్‌లు అందేలా కృషి చేయాలని ఏపిఎంకు ఆదేశించారు. గ్రామంలోని విద్యార్థులందరూ ప్రైవేటు పాఠశాలలకు, దూర ప్రాంత పాఠశాలలకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా కృషి చేయాలన్నారు. ఎంఈఓ వెంటా ప్రధానోపాధ్యాయులు విజయభాస్కర్, మురళి, సీ ఆర్ పి శివరాజ్, తదితరులు పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజనం వంటకాలను పరిశీలిస్తున్న ఎం ఈ ఓ



## దేవరుప్పుల మండలంలో పల్లెబాట

### వివిధ గ్రామాలలో పాల్గొన్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి

జనగామ, జూన్ 19 (ప్రభాత ఉదయం): జిల్లా లోని దేవరుప్పుల మండల పరిధిలోని కడవెండి, మాధపురం, దేవుని గుట్ట తండా గ్రామాల్లో పల్లెబాట కార్యక్రమం భాగంగా పర్యటించిన పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి. ప్రజలతో నేరుగా మమేకమయ్యారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల అభిప్రాయాలు విని, వారి జీవితాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను సమీక్షించారు.. ప్రజలు స్వాగతంతో వారిని పలకరించగా, తాగునీటి సమస్య, రహదారి అభివృద్ధి, గిరిజన సంక్షేమ పథకాలు, ఆరోగ్య సదుపాయాల కొరత వంటి పలు అంశాలు వారి దృష్టికి తీసుకువచ్చారు.. ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ. చౌడూరు, రంభోజిగూడెం, నల్లకుంట తండా వంటి గ్రామాల్లో ప్రజల జీవనశైలి, విధానాన్ని తెలుసుకున్నారు, ప్రతి పల్లె అభివృద్ధి చెందాలి అంటే ప్రజల వంతు భాగస్వామ్యం కూడా అవసరం. మేము నాయకులుగా మీ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసేందుకు కట్టుబడి ఉన్నాం. ఈ పల్లెల అభివృద్ధి మన పార్టీ నాయికత్వంలోనే సాధ్యమన్నారు. ముఖ్యంగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఎంతో శ్రమతో పనిచేస్తున్నారన్నారు. ప్రజల పట్ల ఆమె చూపే కృషి, వినయం ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తోందని. చిన్న వయసులోనే ఆమె నాయకత్వంలో నియోజకవర్గం అభివృద్ధి బాటలో నడుస్తోందని వారు ప్రశంసించారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళా సంఘాలు, యువత, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

### ఈ నెల 21 న అంతర్జాతీయ యోగ దినోత్సవం విజయవంతం చేయాలి .. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ, జూన్ 19 (ప్రభాత ఉదయం):ఈ నెల 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ధర్మకంచ మినీ స్టేడియం నందు ఉదయం 7 గంటలకు అంతర్జాతీయ యోగా ఉత్సవాల వేడుకలను నిర్వహించనున్నట్లు గురువారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. . ఈ కార్యక్రమానికి కలెక్టరేట్ కార్యాలయ అధికారులు,సిబ్బంది, జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తప్పక పాల్గొనాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు ప్రస్తుత జీవనశైలిలో ప్రజలు ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడిని అధిగమించడానికి ఆరోగ్యం మెరుగుపరచుకోవడానికి అలాగే చురుగ్గా ఉండడానికి యోగ మంచి సాధనమని.. అట్టి యోగ ఆసనాలను ఈ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పిస్తారని.... తప్పక అందరూ ప్రతిరోజు ఆచరించాలని సూచించారు ప్రతి ఆరోగ్య ఉపకేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులు, అన్ని గ్రామపంచాయతీలు,అంగన్వాడి కేంద్రాలు, స్కూళ్ల లో, కాలేజీలలో.. ఇలా జిల్లా వ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని తప్పకుండా జరపాలని కలెక్టర్ కోరారు.ఈ యోగా ఉత్సవానికి హాజరయ్యే విద్యార్థులు, అధికారులు, సిబ్బంది, ప్రజలు యోగకి సౌకర్యవంతంగా ఉండే దుస్తులను (వైట్ కలర్ టీ షర్ట్, వైట్ కలర్ ప్యాంట్) ధరించి కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు



## భూ సమస్యల పరిష్కారానికి చక్కటి వేదిక రెవెన్యూ సదస్సులు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.

### తక్షణమే పరిష్కారం అయిన మహిళా రైతు సమస్య

జనగామ, జూన్ 19 (ప్రభాత ఉదయం): ఏళ్ళ తరబడి పెండింగ్ లో ఉన్న భూ సమస్య లకు రెవెన్యూ సదస్సు ల ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం బచ్చన్నపేట మండలం లక్ష్మ పుర్ గ్రామం లో జరుగుతున్న రెవెన్యూ సదస్సు ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్బంగా అర్జీదారుల సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, వాటిని ఆన్లైన్ లో నమోదు చేస్తున్నారా? అని అధికారులను ఆరా తీశారు. వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తులకు రసీదులు అందించాలని, సంబంధిత రిజిస్టర్లలో వివరాలు రాయాలని ఆదేశించారు. దరఖాస్తుల స్వీకరణ, హెల్ప్‌డెస్క్, రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. సాంకేతిక అంశాలను జాగ్రత్తగా గమనించాలని, సమస్యల వారీగా అర్జీలను విభజిస్తూ, పక్కాగా రికార్డులలో పొందుపర్చాలని అన్నారు. ఎలాంటి వివాదాలు లేని తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. సదస్సులలో ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని, సానుకూలంగా ఉన్న సమస్యలను సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, పూర్తి రికార్డుల ఆధారంగానే వాటిని పరిష్కరించాలని సూచించారు. ఈ రెవెన్యూ సదస్సులు ముగిసిన తరువాత క్షేత్రస్థాయిలో విచారణ జరపాల్సి ఉంటుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా చూడాలన్నారు. అర్హులైన వారికి పూర్తి న్యాయం జరిగేలా సానుకూల దృక్పథంతో పని చేయాలని, అప్పుడే భూభారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణకు సార్థకత చేకూరి, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని కలెక్టర్ అన్నారు.సదస్సు లో భాగంగా అదే గ్రామానికి చెందిన నూకల సాత్విక అనే మహిళా రైతు .. పాస్ బుక్ లో తప్పుగా తన పేరు స్వాతిక అని పడడం తో.. ఈనాటి రెవెన్యూ సదస్సు లో తన పేరు సవరణ కోసం దరఖాస్తు చేసుకుందివెంటనే తహసీల్దార్ స్పందించి.. భూ భారతి %ఓ%పోర్టల్ లో ఆమె పేరు ను సవరించారు.ఈ కార్యక్రమం లో తహసీల్దార్, డి. టి పాల్గొన్నారు

## విశ్వం అక్షర స్కూల్ విద్యార్థికి 'నవోదయ'లో చోటు



గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 19(ప్రభాత ఉదయం)బుధవారం విడుదల చేసిన జాతీయ స్థాయి జవహర్ నవోదయ విద్యాలయంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో గద్వాలలోని విశ్వం అక్షర కాన్సెప్ట్ పాఠశాల కు చెందిన అద్దంకి అరవింద్ అనే విద్యార్థి సీటు సాధించాడు. కాగా అరవింద్ ను గురువారం పాఠశాల కరస్పాండెంట్ పత్తి శ్రీధర్, డైరెక్టర్ హరిత ప్రధానోపాధ్యాయులు రత్నం, ఉపాధ్యాయులు, తదితరులు పాఠశాలలో అభినందించారు. ఇంటర్మీడియట్ అర్బన్ ఓబిసి క్యాటగిరిలో సీటు సంపాదించినట్లు వారు తెలిపారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608